# అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీవన్‌దాన్ ట్రస్టు ఇంఛార్జి స్వర్ణలత

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: అవయవ దానంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో చైతన్యం తీసుకురావాలని జీవన్‌దాన్ ట్రస్టు ఇంఛార్జి డాక్టర్ స్వర్ణలత అన్నారు. కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మంగళవారం చల్మెడ ఆనందరావు ఆసుపత్రి-జీవన్‌దాన్ ట్రస్టు సంయుక్తంగా అవయవ దానం, మార్పిడిపై వైద్యులు, వైద్య విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో జీవన్‌దాన్ ట్రస్టు సేవలు, అవయవాల సేకరణ, మార్పిడి గురించి వైద్యులకు వివరించారు. మూత్రపిండాల మార్పిడి వైద్య నిపుణుడు డాక్టర్ పెద్ది సందీప్ మాట్లాడుతూ డయాలసిస్‌పై ఆధారపడే వారికి మూత్రపిండాల మార్పిడి చికిత్స ద్వారా వారి జీవితకాలాన్ని మరింత పెంచవచ్చన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో మూత్రపిండాలు మార్పిడి చేసే సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. కాలేయమార్పిడి వైద్య నిపుణుడు సచ్చిదానంద మాట్లాడుతూ హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు, ఆల్కహాల్, ఒబెసిటీ వంటి కారణాలతో కాలేయ సంబంధిత అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో చల్మెడ వైద్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.సూర్యనారాయణరెడ్డి, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఆసిఫ్‌అలీ, ప్రిన్సిపల్ డాక్టర్ సురేందర్, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు శరత్‌కుమార్, కృష్ణమూర్తి, కె. సంజయ్, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

. **Organ Donation Awareness Program At CAIMS**